
# అంకుషాపూర్ గ్రామంలో చిరుతల రామాయణ ప్రదర్శన









**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 08 (నవభూమి):** భీమారం మండలం కేంద్రంలోని అంకుషాపూర్ గ్రామంలో చిరుతల రామాయణ ప్రదర్శన 5 రోజులపాటు కొనసాగింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న నేటి కాలంలో అలనాటి చిరుతల రామాయణ ప్రదర్శన అందరినీ అలరించింది. ప్రజలకు అర్థమయ్యే రీతిలో రామాయణం లోని పాత్రల వేషధారణతో కళాకారులు రామాయణాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా చాలా రోజుల తర్వాత జనాలందరూ ఒకచోట కూర్చొని రామాయణాన్ని తిలకించారు. ఈ రామాయణంలో స్థానిక కళాకారులు వారి యొక్క వేషధారణ ప్రకారం అంగడి బాలాజీ (శ్రీ రామ చెంద్రుడు), అనపర్తి సమ్మయ్య( సీత దేవి), సెగ్గెం రాజేష్(లక్ష్మణుడు), ముంజం తిరుపతి(భరతుడు), జాడి కుమాస్వామి( శేత్రజ్ఞుడు), దుర్గం లక్ష్మణ్(ఆంజనేయుడు), అమర్ బాబు(రావణ బ్రహ్మ) గా పాత్రలకు తగ్గట్టు వేషధారణలో ఆకట్టుకున్నారు. చిరుతల రామాయణ ప్రదర్శన ను చూడటానికి భీమారం మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయి

## మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి

**మోమిన్ పెట్ (నవభూమి)–** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం మోమిన్ పెట్ మండల పరిధిలోని కేసారం హిజ్రా చిట్టెంపల్లి సయ్యద్ అలీపూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టికెట్ టోర్నమెంట్ క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే విద్యార్థిని విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం కలుగుతుందని అన్నారు ఆటలు ఆడటం లో ఆరోగ్యం బాగుంటుందని ఆయన సూచించారు పిల్లల నైపుణ్యాలను ఆటల వలన బయటపడతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుభాష్ సురేందర్ సీనియర్ నాయకులు వేమారెడ్డి బాబు గ్రామపంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# భీమారంలో బిజేపి విజయోత్సవ సంబరాలు

- స్థానిక ఎలక్షన్లో బీజేపీ విజయం సాధిస్తుంది మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 08 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలో ఢిల్లీ ఎన్నికలలో బీజేపి ఆఖండ విజయం సాధించడంతో భీమారం బిజేపి మండల అధ్యక్షులు బోర్లకుంట శంకర్ ఆధ్వర్యంలో భీమారం చౌరస్తాలో బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజేపి మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్ మాట్లాడుతూ... ఢిల్లీ అసెంబ్లీలో ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిందన్నారు. ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ డబల్ ఇంజన్ సర్కార్ నినాదం పని చేసిందని, బిజెపికి దళిత, ఓబీసీ ఓటర్లు మద్దతు లభించిందని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మండలంలోని ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలు బిజేపి గెలిచేలా నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొమ్ము దుశాంత్ యాదవ్, బీసీ మోర్చా అధ్యక్షులు ఆవిడపు సురేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సెగ్గం మల్లేష్, భూత్ అధ్యక్షులు దుర్గం వినోద్, దాగం వెంకటేష్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజా సమస్యలు పరిష్కరించలేని సీఎం రాష్ట్ర సమస్యలు ఎలా పరిష్కరిస్తాడు..?

- ఛలో కొడంగల్ లోనే కొట్లాడుదాం..!
- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి వెల్లడి
- 10వ తేదీన బీ ఆర్ ఎస్ చలో కొడంగల్
- సొంత నియోజకవర్గం రైతన్నలను పట్టిపీడిస్తున్న
- సీఎంపై ప్రశ్నల వర్షం కురిపిద్దామని పిలుపు..!



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ లో గల లగచర్ల తండా, రోటిబండ తండా రైతుల, ప్రజల సమస్యలు పరిష్కరించలేని సీఎం రాష్ట్ర ప్రజానీకం సమస్యలు ఎలా పరిష్కరిస్తారని, పారిశ్రామిక వాడ పేరుతో వారి భూములను లాక్కుంటున్న సీఎంపై సీరియస్ గా నిలదీద్దామని మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ నేత పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షుడు కే. తారకరామారావు హాజరవుతారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇలాకాలో అన్నదాతలు ఆగమ్మగోచరంగా బాధలు అనుభవిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. బలవంతంగా రైతన్నల భూములను లాక్కొని సీఎం తన బంధువులకు అప్పగించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కొడంగల్ రైతన్నలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ భరోసా ఇచ్చారు. ఈనెల 10వ తేదీ సోమవారం రోజున కొడంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నెరవేరిన ఎన్నో ఏళ్ల కల కాశిరెడ్డి వాగుపై బ్రిడ్జి, బీటి రోడ్డు

- భూమి పూజ చేసిన మంత్రి జూపల్లి





**చిన్నంబావి ఫిబ్రవరి 07 నవభూమి ప్రతినిధి–** చిన్నంబావి మండల పరిధిలోని గూడెం బెక్కెం మియ్యపూర్ వెలగొండ గ్రామాలకు చేరుకోవాలంటే ఎన్నో ఏళు నుండి ప్రజలు, వాహనాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారు. చిన్నంబావి మండల పరిధిలో గూడెం గ్రామ శివారు లో కాశిరెడ్డి వాగు మీదగా చేరుకోవాలంటే మట్టి రోడ్డుతో, గుంతల మాయమైన రోడ్డుతోప్రజలు మరియు వాహనదారులు నాన్న అవస్థలు పడేవారు. కృష్ణానది పరివాహక ప్రాంతం లో ఉన్న ఈ వాగు వర్షాకాలం కృష్ణానది నీరు ఎక్కువగా వచ్చిన సమయంలో ఈ వాగు పై రాకపోకలు జరిగేవి కావు. కొన్ని ఏళ్లుగా ఈ బ్రిడ్జి నిర్మాణం కావాలని అనేక సార్లు ప్రజా ప్రతినిధులకు , అధికారులకు, ఆయా గ్రామాల ప్రజలు విన్నవించుకున్న ప్రయోజనం లేకపోయింది. గత ఏడాది స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, ఈ సమస్యను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకపోవడంతో తక్షణమే స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు రూ. 2.80 కోట్లు నిధులు మంజూరు చేయించడం జరిగింది. మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని కాశిరెడ్డి వాగు పై త్వరగా పనులు ప్రారంభం చేయాలని బ్రిడ్జి, బీటీ రోడ్డు నిర్మాణం పనుల కొరకు మంత్రి జూపల్లి కృష్ణారావు నేడు భూమి పూజ చేశారు. త్వరగా ఈ బ్రిడ్జి నిర్మాణం, బిటి రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యితే మండల కేంద్రం నుంచి గూడెం, బెక్కెం, గడ్డబస్వాపురం, మియాపూర్, నాలుగు గ్రామాలకు వెళ్లే ప్రజలు ఎంతో సులభం తరం అవుతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాశిరెడ్డి వాగు పై బ్రిడ్జి, బీటీ రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు కి చిన్నంబావి మండల స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొత్త కళ్యాణ్ రావు, వనపర్తి మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి,మాజీ జడ్ పి టి సి కృష్ణప్రసాద్ యాదవ్ , మాజీ చైర్ మెన్ రామచంద్రారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వివిధ గ్రామల ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

